చలివేంద్రాన్ని ప్రారంభించిన సర్పంచ్ రామస్వామి

విశాలాంధ్ర-కొత్తవలస : కొత్తవలస మండల కేంద్రంలోగల మేజరు పంచాయతీ కార్యాలయం వద్ద ఏర్పాటుచేసిన చలివేంద్రాన్ని గ్రామ సర్పంచ్ మచ్చ ఎర్రయ్య రామస్వామి బుధవారం ప్రారంభించారు. వేసవి ఉష్ణోగ్రతలు ఎక్కువగా ఉన్నందున ప్రజల దాహార్తిని తీర్చే దిశగా జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు చలివేంద్రం ఏర్పాటుచేసినట్లు ఆయన తెలిపారు. తాగునీటి వసతిని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సర్పంచ్ కోరారు. ఈ సందర్భంగా పలువురికి తాగునీటిని పంపిణీ చేశారు. కార్యక్రమంలో పంచాయతీ ఈఓ శైలజ, జూనియర్ అసిస్టెంట్‌లు క్రిష్ణ, శ్రీను, వార్డు సభ్యులు జి.రమణబాబు, ఏడుకొండలు, అప్పికొండ శ్రీను, వై.రామకృష్ణ, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

250 కుటుంబాలు వైసీపీని వీడి టీడీపీలో చేరిక

విశాలాంధ్ర-బొబ్బిలి : రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌లు రాష్ట్రంలో సంక్షేమ అభివృద్ధి పథకాలను అమలు చేసి రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారని ప్రజలు ప్రభుత్వానికి అండగా ఉండాలని ఎమ్మెల్యే బేబీ నాయన పిలుపునిచ్చారు. బుధవారం ఎమ్మెల్యే ఆర్.వీ.ఎస్.కే.కే.రంగారావు (బేబీ నాయన) సమక్షంలో నిన్న సాయంత్రం అలజంగి, వెలగ వలస గ్రామ పెద్దలు వెలగల శ్రీరాములు నాయుడు, అలజంగి టీడీపీ నాయకులు రెడ్డి ప్రసాద్ ఆధ్వర్యంలో సత్రపు సత్యనారాయణ, రేజేటి ఏసు, రేజేటి చిట్టి, రేజేటి మోహన్, యజ్జల అప్పారావు, రేజేటి అప్పారావు, పెంకి వేణుగోపాలనాయుడుతో కలసి 250 కుటుంబాలు బొబ్బిలి కోటకు వచ్చి ఎమ్మెల్యే ఆర్ వి ఎస్ కే కే రంగారావు బేబినాయన ఆధ్వర్యంలో టీడీపీలో చేరారు. పార్టీలో చేరిన కార్యకర్తలంతా టిడిపి అభివృద్ధికి కృషి చేయాలని కోరారు. నియోజక వర్గానికి ఎమ్మెల్యే బేబీ నాయన చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలను చూసి, తాము కూడా వారి వెంట ఉండాలని నిర్ణయించుకున్నట్లు పార్టీలో చేరిన కార్యకర్తలంతా తెలిపారు.

క్రమశిక్షణతో ఉన్నత విద్యలను అభ్యసించాలి : హెచ్‌ఎం

విశాలాంధ్ర-చీపురుపల్లి : 10వ తరగతి ఉత్తీర్ణులు అయిన తర్వాత ప్రతి ఒక్క విద్యార్థి క్రమశిక్షణతో కూడిన విద్యను అలవర్చుకోవాలని చీపురుపల్లి బాలుర ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు కే.చంద్రశేఖర్ కుమార్ అన్నారు. బుధవారం స్థానిక పాఠశాల ప్రాంగణంలో 10వ తరగతి విద్యార్థులకు సంబంధించి ఫేర్వెల్ ఫంక్షన్‌ను ఘనంగా ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థిని ఉద్దేశించి ప్రసంగించారు. 10వ తరగతి ఫలితాలు తర్వాతే విద్యార్థులు వారి భవిష్యత్తును నిర్ణయం తీసుకొని ఉన్నత చదువులను అధిరోహించాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థిని విద్యార్థులకు బహుమతులను అందజేశారు. ఫేర్వెల్ కార్యక్రమ సందర్భంగా విద్యార్థిని విద్యార్థులు ప్రదర్శించిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు పలువురిని ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ఎన్సిసి అధికారి ఎం శ్రీనివాసరావు తదితర ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.

4న కొత్తవలస పంచాయతీ షాపుల బహిరంగ వేలంపాట

విశాలాంధ్ర-కొత్తవలస : కొత్తవలస మండల కేంద్రంలోని కొత్తవలస మేజర్ పంచాయతీకి చెందిన వైఎస్సార్ షాపింగ్ కాంప్లెక్స్‌ గల 26షాపులను 2025-26 సంవత్సరానికి గానూ ప్రభుత్వ నిభందనలు, షరతులతో గుత్తకిచ్చేందుకు గానూ ఈనెల 4 శుక్రవారం నాడు కొత్తవలస ఈఓపీఆర్డీ శ్రీదేవి సమక్షంలో మేజరు గ్రామ పంచాయతీ సర్పంచ్ మచ్చ ఎర్రయ్య రామస్వామి ఆధ్వర్యంలో బహిరంగ వేలం కం టెండరు నిర్వహించనున్నట్లు పంచాయతీ ఈఓ బి.శైలజ బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. బ్లాక్ నంబర్ 1,2,3 లో ప్రకటించిన 20షాపులకు ఒక్కొక్కటికీ రూ.లక్ష చొప్పున, అలాగే ఉత్తరదిశలో ప్రకటించిన 6షాపులకు ఒక్కొక్కటికీ రూ.30,000 చొప్పున ఔత్సాహికులు ధరావత్తు చెల్లించి, సాల్వెన్స్ తో సహా పాటలో పాల్గొవాలని ఆమె సూచించారు.

ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పంపిణీ

విశాలాంధ్ర-దత్తిరాజేరు : మండల పరిధిలో గల గడసాం గ్రామంలో మండల టిడిపి ఉపాధ్యక్షులు మజ్జి మహేష్ ఆధ్వర్యంలో బుధవారం ఎన్టీఆర్ సామాజిక భద్రత పింఛన్లు" పంపిణీ చేశారు. ఇటీవల మరణించిన పల్లికల అప్పన్న భార్య పల్లికల లక్ష్మికు 'స్పౌజ్ కేటగిరి' లో భాగంగా 3 నెలల పింఛన్, నేతేటి పైడితల్లి భార్య నేతేటి అంకమ్మకు 1 నెల పింఛన్ అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామానికి చెందిన కూటమి నాయకులు, కార్యకర్తలు, అధికారులు పాల్గొన్నారు.

త్వరలోనే నీటి సమస్య పరిష్కరిస్తా :ఎమ్మెల్యే బేబి నాయన

విశాలాంధ్ర-తెర్లాం : మండలంలో సతివాడ గ్రామ రైతుల భూముల ఆయకట్టుకు తోటపల్లి కాలువ నుంచి శాశ్వత నీరు పంటలు పండించాలని రైతులు గత 19 సంవత్సరాలు నుంచి కోరుతున్నామని పలు మార్లు అధికారులకు వినతుల రూపంలో రైతులు ఎన్నో సార్లు తెలపడం జరిగిందని, అందులో భాగంగా బొబ్బిలి ఎమ్మెల్యే ఆర్ కే కే రంగారావు(బేబి నాయన)ను సతివాడ రైతులు కోరగా బుధవారం పంట పొలాలను పరిశీలించిన బేబి నాయన ప్రెస్‌మీట్‌లో మాట్లాడుతూ తెలిపిన వివరాల మేరకు లింగయ్య చెరువుకు నీరు సమస్యలను పరిష్కరించాలని సతివాడ, గోలుగువలస రైతులు కోరారని, ఎమ్మార్వోను, ఇరిగేషన్ వారిని, రైతులందరినీ పిలిపించి ఈ సమస్యను పరిశీలించడం జరుగుతుందని త్వరలోనే సమస్యకు పరిష్కారం చూపిస్తామని తెలిపారు. తప్పకుండా ఆ సమస్యను పరిష్కరించాక ఆనందంగా మళ్ళీ రైతులను పంటపొలాల్లో కలుస్తామని బేబి నాయన తెలిపారు. ఈ పరిశీలనలో ఎమ్మెల్యేతోపాటు తహసీల్దార్ హేమంత్ కుమార్ ఏఎంసి చైర్మన్ నర్సుపల్లి వెంకటనాయుడు, వాణిజ్య విభాగ శాఖా సభ్యులు నర్సుపల్లి వెంకటేష్, ఇరిగేషన్ అధికారులు, మద్రాపు శంకర్రావు, మాద్రాపు యుగంధర్, కరణం రమేష్, రెడ్డి శంకర్, ఆ గ్రామ ప్రజలు, పలు గ్రామాల నుంచి టీడీపీ కార్యకర్తలు పాల్గొన్నారు.

విద్యార్థులు సామాజిక సేవ అలవర్చుకోవాలి

లెప్రసి బాధితుల అంగవైకల్యం నివారణకు రూ.9905 విరాళం

విశాలాంధ్ర-నెల్లిమర్ల : విద్యార్థులు చదువుతో పాటు సామాజిక సేవ అలవర్చుకోవాలని హెచ్ ఎం శారదా చెప్పారు. నెల్లిమర్ల బాలికోన్నత పాఠశాల విద్యార్థులు శుక్రవారం లెప్రసి బాధితుల అంగవైకల్యం నివారణకు రూ.9905 విరాళం అందించారు. ఈ మొత్తాన్ని లెప్రా సొసైటీ ఫండ్రైసింగ్ ఎక్జిక్యూటివ్ లెంక రమణకు హెచ్‌ఎం శారదా అందజేశారు. హెచ్ ఎం మాట్లాడుతూ వ్యాధిగ్రస్తులకు సహాయ సహకారాలు అందించిందానికి దాతలు ముందుకు రావాలని కోరారు. వారిపై వివక్ష చూపకుండా ప్రేమతో ఆదరించాలని చెప్పారు. లెంక రమణ మాట్లాడుతూ జిల్లాలో లెప్రా సొసైటీ జిల్లా ప్రభుత్వ మహారాజ ఆసుపత్రిలో జిల్లా కుష్ఠు నివారణ అధికారి సహకారంతో బాధితులకు అంగవైకల్యం నివారణకు రిఫరెల్ సెంటర్ ద్వారా సేవలు అందిస్తున్నట్లు చెప్పారు. ఇందులో భాగంగా కుష్ఠువ్యాధి బాధితులకు ఉచితంగా ప్రత్యేక పాదరక్షలు, సెల్ఫ్ కేర్ కిట్లు, ఫిజియోథెరపీ సేవలు అందించనున్నట్లు తెలిపారు. దీనిలో భాగంగా దాతలు నుండి విరాళాలు సేకరిస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రజల సమస్యల పరిష్కారంలో నిమగ్నమైన ఎమ్మెల్యే అథితి గజపతిరాజు

విశాలాంధ్ర -విజయనగరం ఫోర్ట్ : చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు బుధవారం జిల్లా పార్టీ కార్యాలయంలో ప్రజల నుండి వచ్చిన పలు ఫిర్యాదులు, వినతులను స్వీకరించు నిమిత్తం ప్రజాదర్బార్‌ను శాసనసభ్యురాలు పూసపాటి అదితి విజయలక్ష్మి గజపతిరాజు నిర్వహించారు. ఈసందర్భంగా రెవిన్యూ, హౌసింగ్, పింఛన్లు, రోడ్లు, కాలువలు, విద్యుత్ వంటి అనేక అంశాలపై వినతులను స్వీకరించారు. అలాగే కొత్తపేట నీళ్ల ట్యాంక్ నుండి అంబటి సత్రం వరకు ఉన్న రోడ్డు ఇరువైపులా లైట్లు లేకపోవడంతో రాత్రి సమయంలో వచ్చిన వాహనదారులకు ఇబ్బంది కలుగుతుందని ఫిర్యాదు రావడంతో వెంటనే సంబంధిత అధికారులకు చర్యలు తీసుకోవాలని కోరారు. శాసనసభ్యురాలు పూసపాటి అదితి విజయలక్ష్మి గజపతిరాజు వినతులు తీసుకువచ్చిన ప్రజల నుండి వారి యొక్క సమస్యను ఓర్పుగా విని, సంబంధిత శాఖల అధికారులతో ప్రత్యక్షంగా చర్చించి, సమస్యలకు తగిన విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులకు స్పష్టమైన సూచనలు చేశారు.

మహిళా సంఘాల రుణాలు, జీవనోపాధి ప్రణాళికల తయారీపై శిక్షణ

విశాలాంధ్ర-జామి : మహిళా సంగాల సభ్యులు రుణాలు, వీరి జీవనోపాధికి సంభందించిన ప్రణాళిక తయారీపై వివోఏలకు, ఎన్యుమరేటర్‌లకు మూడు రోజులపాటు శిక్షణ ఇవ్వనున్నట్లు వెలుగు ఏపిఎం శ్రీనివాసరావు తెలిపారు. అందులో భాగంగా బుధవారం నుంచి శిక్షణా ప్రారంభమయిందన్నారు. మూడు రోజులపాటు రోజుకు 12 గ్రామ సంఘాలకు శిక్షణ ఇవ్వనున్నామన్నారు. ఇప్పటి వరకు మహిళలు తీసుకున్న రుణాలు వారి అభివృద్ధి కార్యక్రమాలు, రాబోయే కాలంలో వారు చేస్తున్న జీవనోపాధి కార్యక్రమం ఏవిదంగా ఉంటుందో, వారికి ఎటువంటి ఆర్థిక సహకారం కావాలో గుర్తించడం జరుగుతుందన్నారు. ఈవిషయాలపై ఎనిమిది ఎస్‌హెచ్‌జిలకు ఒక ఎన్యుమరేటర్‌ను నియమించడం జరుగుతుందన్నారు. ఆయా సంఘాల మహిళల ఆర్థిక అవసరాలు, జీవనోపాధిపై సర్వే చేయాల్సి ఉంటుందన్నారు. ముందుగా ఎన్యుమరేటర్‌లకు శిక్షణ ఇస్తున్నామన్నారు. ఈకార్యక్రమంలో ఏపిఎం జి. శ్రీనివాసరావుతోపాటు ఏపిఎం అనూరాధ, మండల సమైఖ్య అధ్యక్షురాలు వెంకటలక్ష్మి, సిసిలు సన్యాసినాయుడు, సత్యం, విఓఎలు, ఎన్యురేటర్లఉ పాల్గొన్నారు.

బ్యాడ్మింటన్ విజేతలకు ఎమ్మెల్సీ చేతులమీదుగా బహుమతి ప్రధానోత్సవం

విశాలాంధ్ర-శృంగవరపుకోట : ఎస్ కోట ఫ్రెండ్స్ బ్యాడ్మింటన్ అకాడమీలో ఉగాది మరియు రంజాన్ పండగల సందర్భంగా చిన్నారులకు టోర్నమెంట్ పెట్టడం జరిగింది దాని బహుమతిప్రధానో త్సవ కార్యక్రమానికి ఎమ్మెల్సీ ఇందుకూరి రఘు రాజు, జాతీయస్థాయి క్రీడాకారిని ఎస్ కోట వైస్ ఎంపీపీ ఇందుకూరి సుబ్బలక్ష్మి, ఫ్రెండ్స్ రిక్రియేషన్ క్లబ్ అధ్యక్షులు డాక్టర్ ఎస్వి సత్య శేఖర్, ఆనల రమేష్, క్రీడాకారుల తల్లిదండ్రులు హాజరయ్యారు. అనంతరం టోర్నమెంట్లో గెలుపొందిన చిన్నారులకు బహుమతి ప్రధానోత్సవం చేశారు. ఈసందర్భంగా ఇందుకు రోజు మాట్లాడుతూ శ్రీరాములు వద్ద బ్యాడ్మింటన్ నేర్చుకున్న అనేక మంది క్రీడాకారులు రాష్ట్ర జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణిస్తున్నారని అనేకమంది ఉద్యోగాల్లో ఉన్నారని, క్రీడలు చదువులకు ఆటంకం కాదని, ఆరోగ్యరీత్యా చిన్నారులను మరింత ఉత్సాహవంతంగా తయారై చదువులో రాణిస్తారని తల్లిదండ్రులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కోచ్ మహమ్మద్ ఖలీలుల్లా, చీఫ్ కోచ్ డాక్టర్ పొట్నూర్ శ్రీరాములు పాల్గొన్నారు.

'అటిజం' అవగాహనా ర్యాలీ

విశాలాంధ్ర-భోగాపురం : ప్రపంచ అటిజం దినోత్సవం పురస్కరించుకొని బుధవారం స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయిని కె.సుమతి, మండల విద్యాశాఖ అధికారులు ఎం రమణమూర్తి,బి.చంద్రమౌళి, పాఠశాల ఉపాధ్యాయులు ఈ కార్యక్రమం నిర్వహించారు. మందబుద్ధి (అటిజం) గల విద్యార్థులను, ఉద్యోగస్థలాల్లో మందబుద్ధి గల వ్యక్తులను ప్రోత్సహించాలని అవగాహనా కల్పించారు. పాఠశాల విద్యార్థిని, విద్యార్థులతో భోగాపురం లో ర్యాలీనిర్వహించారు. మండల విద్యాశాఖధికారులు మాట్లాడుతూ అటిజం ఇటీవల కాలంలో ప్రధాన సమస్యగా మారుతోందన్నారు. మత్తు పదార్థాలు సేవించే వ్యక్తులకు పుట్టే పిల్లల్లో మందబుద్ధి వచ్చే ప్రమాదముందని అన్నారు. అలాగే మేనరిక వివాహాలు విడనాడాలని సూచించారు. సమ్మిళిత విద్య ద్వారా మంది బుద్ధిగల పిల్లలు ఎన్నో నైపుణ్యాలు నేర్చుకుని వివిధ రంగాల్లో నైపుణ్యం సంపాదించగలరని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, ప్రత్యేక అవసరాలు కలిగిన పిల్లలు పాల్గొన్నారు.

బీసీ సంక్షేమ లోన్స్‌కు దరఖాస్తులు పరిశీలన

విశాలాంధ్ర-మెరకముడిదాం : మండలంలో బీసీ సంక్షేమ లోన్స్‌కు సంబంధించి బుధవారం డాక్యుమెంట్ వెరిఫికేషన్ జరిగింది. 343 లబ్ధిదారులకు గాను డాక్యుమెంట్ వెరిఫికేషన్ కోసం 285 మంది హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ఏపీజీవీబీ బ్యాంక్ మెరకముడిదాం, గర్భాం, వెదుళ్ల వలస, ఉత్తరావల్లి, యూనియన్ బ్యాంక్ చీపురుపల్లి, ఐఓబి పెరుమాలి బ్యాంక్ మేనేజర్లు హాజరయ్యారు.

కోట్లు విలువచేసే సీబీఎం గర్ల్స్ హైస్కూల్ స్థలం అక్రమ రిజిస్ట్రేషన్ రద్దు చేసే వరకు

దశలవారీ పోరాటాలకు సిద్ధం : ఏఐవైఎఫ్, ఏఐఎస్ఎఫ్

విశాలాంధ్ర-బొబ్బిలి : పట్టణంలో వందేళ్ళ చరిత్ర కలిగిన. కోట్లు రూపాయలు విలువచేసే సిబిఎం గర్ల్స్ స్కూల్ స్థలం పై గతంలో వైయస్సార్ కాంగ్రెసు పార్టీ నేత తూముల భాస్కరరావు తప్పుడు మార్గాలు ద్వారానైనా సిబిఎం స్కూల్ స్థలము ను సొంతం చేసుకోవడానికి తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నారని అమ్మకం చేసిన రత్నకుమార్‌లు ప్రయత్నాలు కొనసాగవని సిబిఎం స్కూలును కాపాడేంతవరకు భారత కమ్యూనిస్ట్ పార్టీ సిపిఐ అనుబంధ సంఘాలు అఖిలభారత విద్యార్థి సమైక్య, యువజన సమాఖ్యల ఆధ్వర్యంలో దశలవారి పోరాటాలు చేసేందుకు సిద్ధంగా ఉన్నాయని ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి కోట అప్పన్న. ఏఐఎస్ఎఫ్ డివిజన్ కార్యదర్శి వి.శ్రావణ్‌కుమార్‌లు హెచ్చరించారు. సిబిఎం అక్రమ రిజిస్ట్రేషన్ రద్దుచేసి స్కూల్ గుర్తింపు రెన్యువల్ చేయాలని సంబంధిత శాఖల అధికారులు చర్యలు చేపట్టాలని డిమాండ్ చేస్తూ అఖిలభారత విద్యార్థి యువజన సంఘాలు ఏఐఎస్ఎఫ్ ఏఐవైఎఫ్ పట్టణం కామ్రేడ్ గంటి ప్రసాదం స్మారక భవనంలో విలేకరుల సమావేశం ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి కోట అప్పన్న, ఏఐఎస్ఎఫ్ బొబ్బిలి డివిజన్ కార్యదర్శి వి.శ్రావణ్ కుమార్‌లు ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ స్కూల్ కరస్పాండెంట్ రత్నకుమార్ హైకోర్టులో కేసు పెండింగ్లో ఉండగా తప్పుడు డాక్యుమెంట్లు సృష్టించి కారుచౌకగా నిబంధనలకు విరుద్ధంగా సిబిఎం స్కూల్ స్థలము అమ్మడం దుర్మార్గమని. ఇది ముమ్మాటికి ఇది పేద విద్యార్థులకు తీరని అన్యాయమని. దీనిపై స్థానిక ఎమ్మెల్యే బేబీ నాయన రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దర్యాప్తు జరిపి స్కూలును అమ్మినవారి పైన కొన్నవారిపైన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. సిబిఎం స్కూల్ అక్రమ రిజిస్ట్రేషన్ రద్దుచేసి పేద మధ్యతరగతి దళిత పిల్లలకు న్యాయం చేయాలని గత నాలుగు నెలలుగా పలు ఆందోళన కార్యక్రమాలు చేపడుతున్నప్పటికీ ఇంతవరకు ఎటువంటి చర్యలు తీసుకోకపోవడంలో ఆంతర్యం ఏమిటని..? ఈసందర్భంగా ప్రశ్నించారు. పేద విద్యార్థులకు అన్యాయం జరిగితే భవిష్యత్తులో ఉద్యమాలను ఉద్రిక్తం చేస్తామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ ఏఐవైఎఫ్ ఎం శేఖర్, ఆర్.గణపతి. ఎం గణేష్ తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి హామీ నిధులతో జలవనరుల పనులు

- మొదటి త్రైమాసికంలో చెరువు పనులకు ప్రాధాన్యం
- ఖరీఫ్ నాటికి లక్షా 25వేల హెక్టార్లకు సాగునీరు
- కలెక్టర్ డా.బి.ఆర్.అంబేద్కర్

విశాలాంధ్ర-విజయనగరం : జిల్లాలో ఉపాధి హామీ పనులలో జలవనరుల అభివృద్ధికి తొలి ప్రాధాన్యత నివ్వాలని కలెక్టర్ డా.బి.ఆర్.అంబేద్కర్ తెలిపారు. ఈఆర్థిక సంవత్సరంలో మొదటి త్రై మాసిక పనులలో చెరువులు, కాలువలు మరమ్మతులు, పూడిక తీతలు తదితర పనులకు ప్రాధాన్యత నివ్వాలని అన్నారు. బుధవారం కలెక్టరేట్ ఆడిటోరియంలో ఎం.పి.డి.ఓలు, జలవనరుల శాఖ ఇంజనీరింగ్ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా అభివృద్ధికి వ్యవసాయమే ప్రధాన వనరు అయినందున వచ్చే ఖరీఫ్‌కు లక్షా 25 వేల హెక్టార్లకు సాగు నీరందించడానికి ప్రణాళిక వేయాలని తెలిపారు. ప్రతి మండల అభివృద్ధి అధికారి, మండల ఇరిగేషన్ ఇంజినీరు కలిసి మండలం లో ఉన్న చెరువులను, కాలవలను, ఇతర జలవనరులను గుర్తించి ఉపాధిహామీ పనులలో వాటి అభివృద్ధికి గురువారంలోగా ప్రతిపాదనలు పంపాలన్నారు. ఖరీఫ్‌కు చివ్వరి ఎకరం వరకు నీరందేలా ప్రణాళిక ఉండాలన్నారు. ఏప్రిల్, మే, జూన్ నెలల్లో ఉపాధి పనుల్లో కేవలం నీటి వనరులకు సంబంధించిన పనులు మాత్రమె జరగాలని స్పష్టం తెలిపారు. జూలై, ఆగష్టు, సెప్టెంబర్ నెలల్లో ఉద్యాన పంటలు, పశు గ్రాసం, అవెన్యూ ప్లాంటేషన్ చేపట్టాలని, ఉప ముఖ్యమంత్రి సూచనల మేరకు పనస కర్రను వీణల తయారీ లో వినియోగించడానికి పనస చెట్ల పెంపకానికి కూడా ప్రాధాన్యత నివ్వాలని తెలిపారు. అక్టోబర్ నుండి మార్చి వరకు సిసి రోడ్లు, బిటి రోడ్లు, ఇతర పనులకు ప్రాధాన్యత నివ్వాలని తెలిపారు. జూన్ నెల తర్వాత సాగునీటి సమస్య ఉండకూడదని, ఎలాంటి ఫిర్యాదులు అందకూడదని తెలిపారు. ఇరిగేషన్ శాఖ వారు ఉపాధి హామీ పథకం క్రింద సాధ్యమయ్యే పనులను మాత్రమే, ఉపాధి హామీ పథకం నిబంధనల మేరకు మాత్రమే ప్రతిపాదనలు పంపాలని తెలిపారు. ఈసమావేశంలో డ్వామా పి.డి. శారదా దేవి, ఇరిగేషన్ ఎస్.ఈ. అప్పారావు, ఎం.పి.డి.ఓలు, ఏ.పి.ఓలు, ఇరిగేషన్ డి.ఈలు ఏ.ఈలు పాల్గొన్నారు.

విద్యార్థుల్లో ఆవిష్కరణలను ప్రోత్సహించేందుకు శిక్షణ దోహదం : డిఇఓ మాణిక్యంనాయుడు

విశాలాంధ్ర-విజయనగరంటౌన్ : విద్యార్థుల్లో నూతన ఆవిష్కరణలను ప్రోత్సహించి వారిని ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలుగా తీర్చిదిద్దేందుకు వ్యవస్థాపక మనస్తత్వ అభివృద్ధి శిక్షణ (ఇ.ఎం.డి.పి.) ఉపయోగపడుతుందని జిల్లా విద్యాశాఖ అధికారి యు.మాణిక్యం నాయుడు అన్నారు. పాఠశాల విద్యాశాఖ, ఎస్.సి.ఇ.ఆర్.టి., ఉద్యమ్ లెర్నింగ్ ఫౌండేషన్‌ల సంయుక్త ఆధ్వర్యంలో నగరంలోని గురజాడ పబ్లిక్ స్కూల్‌లో నిర్వహించిన జిల్లా స్థాయి ప్రాజెక్టు ఎక్స్‌పో బుధవారం విజయవంతంగా ముగిసింది. ఈ సందర్భంగా జిల్లా విద్యాశాఖ అధికారి మాణిక్యంనాయుడు మాట్లాడుతూ విద్యార్థుల్లో ప్రతిభను వెలికితీసే ఈవిధమైన కార్యక్రమాల వారి ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించడంలో కీలకంగా వుంటాయన్నారు. జిల్లా ఇ.ఎం.డి.పి. మేనేజర్ నరేష్ కాకర మాట్లాడుతూ ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థుల్లో సృజనాత్మకత పెంపొందడంతో పాటు భవిష్యత్తులో గొప్ప మార్గ దర్శకులుగా ఎదిగేందుకు సహాయపడుతుందని పేర్కొన్నారు. విద్యార్థులు తమ మనస్తత్వాలకు అనుగుణంగా నడచుకోవాలని జిల్లా సైన్స్ అధికారి సూచించారు. ఉద్యమ్ లెర్నింగ్ ఫౌండేషన్ స్టేట్ లీడ్ సుశాంత్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. జిల్లాలోని 15 పాఠశాలల నుంచి ఎంపికైన 9వ తరగతి విద్యార్థులు, ఉపాధ్యాయులు తమ ఆవిష్కరణలను ప్రదర్శించారు. జ్యూరీ సభ్యులు ప్రాజెక్టులను సమీక్షించి అత్యుత్తమ ప్రాజెక్టులను ఎంపికచేశారు. ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థులు ఆలోచనాత్మకత, వ్యాపార అన్వేషణ, సమస్య పరిష్కార పద్ధతులను ప్రదర్శించారు. ఈ ప్రదర్శనలో మొదటి బహుమతిని ఎంజెపి ఏపి బిసి బాలికల పాఠశాల-గంట్యాడ, ద్వితీయ బహుమతిని జెడ్పీ హైస్కూల్, ఎస్.కోట కైవసం చేసుకున్నాయి. గురజాడ స్కూల్ కరస్పాండెంట్ కృష్ణాజీ బహుమతులు అందజేశారు.

సర్వం కోల్పోయిన చిరు వ్యాపారస్తులను ఆదుకోవాలి

- ఏఐటీయూసీ నాయకులు తెడ్డు వెంకటేశ్వరరావు
- గ్రీన్ జోన్ ఏరియాలో అవకాశం కల్పిస్తాం : కమిషనర్ వెల్లడి

విశాలాంధ్ర-రాజాం : ఆంధ్రప్రదేశ్ వీధివిక్రయదారుల కార్మిక ఫెడరేషన్ (ఏఐటీయూసీ అనుబంధం) భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) రాజాం మున్సిపల్ కార్యాలయం వద్దకు ర్యాలీగా వెళ్లి, ధర్నా చేసి కమీషనర్ కు వినతిపత్రం అందించారు. ఈకార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ వీధి విక్రయధారుల కార్మిక ఫెడరేషన్ ఏఐటీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తెడ్డు వెంకటేశ్వరరావు మాట్లాడుతూ రాజాం మున్సిపల్ కమిషనర్, పట్టణం పోలీస్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఇరువురు ఆధ్వర్యంలో గత నెలలో, ఎన్నో ఏళ్లగా వీధి విక్రయదారులు శ్రీనివాస టాకీస్ రోడ్‌లో ఏర్పాటు చేసుకుని వ్యాపారాలు చేస్తున్న దుకాణాలను తొలగించారు. చట్ట ప్రకారంగా చిరు వ్యాపారస్తులకు జనసంచారం ఉన్న స్థలాల్లో 30రోజుల ముందస్తు నోటీస్ ఇవ్వకుండా అర్థాంతరంగా తొలగించారని వెంటనే ఎక్కడ అయితే తొలగించారో యధా స్థలంలోనే జీవనోపాధి కావాలని రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా డిమాండ్ చేయడం జరిగింది. ఈ సందర్భంగా వచ్చే సోమవారం నాడు జిల్లా కలెక్టర్ కలవాలని పిలుపునివ్వడం జరిగింది. రాజాం పట్టణ సిపిఐ పార్టీ కార్యదర్శి ఉల్లాకుల నీలకంతేశ్వర జిల్లా సిపిఐ పార్టీ కార్యవర్గ సభ్యులు నాగభూషణ్ శ్రీనివాస థియేటర్ ఎదురుగా చిరు వ్యాపారస్తులు అనేక సంవత్సరాలుగా జీవన ఉపాధి సాగిస్తున్న వ్యాపారాలను అర్థాంత రంగా తొలగించడం అన్యాయం అన్నారు. గతంలో ఇదే రోడ్లో బస్సులు తిరిగేట ప్పుడు కూడా ఈ చిరు వ్యాపా రస్తులు వ్యాపారాలు సాగి స్తుండేవారు, కానీ ఈనాడు అర్థాంతరంగా తొలగించి రెండు నెలలు జీవనంపాది లేకుండా, ఇంటి అద్దెలు కట్టుకోలేక, స్కూల్ పిల్లల ఫీజులు కట్టలేక, కరెంట్ బిల్లులు కట్టలేక సతమత అవుతున్న చిరు వ్యాపారస్తులు రోడ్డుని పడేయడం అన్యాయమని రెడ్ జోన్ తొలగించినంతవరకు పోరాటం చేయడానికి సిద్ధమని వీధి విక్రయ దారుల పక్షాన మాట్లాడటం దొడ్డ వెంకటేశ్వరరావు తెలిపారు. మున్సిపల్ కమిషనర్ రామప్పల నాయుడు విలేకరులతో మాట్లాడుతూ శ్రీనివాస టాకీస్ రోడ్డు రెడ్ జోన్ ఏరియా గా గుర్తింపు జరిగిందని అక్కడ దుకాణాలు కొనసాగింపు అవకాశం లేదన్నారు. వ్యాపారులకు పునరావాసం కల్పించేందుకు తాము సిద్ధంగా ఉన్నామని, అయితే గ్రీన్ జోన్ ఏరియాలో అవకాశం కల్పిస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో నగర నాయకులు యండమూరి కృష్ణ, జామి అప్పారావు, ఎందవ కమలమ్మ, సీతమ్మ పెద్దఎత్తున వీధివిక్రయదారులు పాల్గొన్నారు.

అరసాడలో నేడు పీహెచ్‌సీ ప్రారంభం

విశాలాంధ్ర-వంగర : ఎప్పుడా, ఎప్పుడా నని ఎదురు చూస్తున్న అరసాడ గ్రామంలో నేడు గురువారం నాడు కొత్తగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ప్రారంభంకానుంది. ఆయుష్ మాన్ బావా ఆరోగ్య మందిరంలో హాస్పట్‌ను ఉదయం ప్రారంభం కానున్నట్లు వంగర, అరసాడ వైద్యాధికారులు డాక్టర్ సిరికి జ్యోతి, డాక్టర్ ఈశ్వరరావు, రాజాం నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్ష ప్రతినిధి లచ్చుభుక్త కృష్ణమూర్తి వెల్లడించారు. రాజాం శాసన సభ్యులు కోండ్రు మురళీమోహన్ ఈ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ప్రారంభించనున్నారు. ఈహాస్పటల్ ప్రారంభం కావటంతో మండలంలోగల ఏడు సచివాయాల పరిధిలోనున్నటువంటి 10 గ్రామ పంచాయతీలలో గల ప్రజలకు వైద్యసేవలు అందుబాటులోకి రానున్నాయని చెప్పక తప్పదు. 12 గ్రామ పంచాయతీలలోగల 16 గ్రామాలలో వైద్య సేవలు అందుబాటులోకి తీసుకురావటానికి ఈ పీహెచ్‌సీ వల్ల అందుబాటులోకి వైద్య సేవలు అందుబాటులోకి వస్తాయని అరసాడ గ్రామంలో కొత్త ప్రాథమిక ఆరోగ్య కేంద్రంను నాడు ప్రభుత్వం మంజూరు చేసింది. మంజూరు చేసినప్పటికీ భవన సదుపాయం లేక ఇన్నాళ్ళు ప్రారంభం ప్రారంభం కాలేదు. ఎల్లుగడుస్తున్నా ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి భవనసదు పయం లేక ఇన్నాళ్ళు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ప్రారంభించలేక పోయారు. ముఖ్యంగా స్థలాభావంవల్ల గతంలో కొత్త ఆరోగ్య కేంద్ర భవనం మంజూరైనప్పటికీ ఇంతవరకూ కొత్త పీహెచ్‌సి భవనాన్ని నిర్మించక పోవటంతో ఇంతవరకూ ఆ గ్రామంలో ప్రభుత్వ హాస్పటల్‌ను ప్రారంభించలేదు. ప్రస్తుతం గత ప్రభుత్వ హయాంలో మంజూరైన ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్‌లో ఆరోగ్య కేంద్రాన్ని ప్రారంబించ నున్నారు. ఈకార్యక్రమంనకు జిల్లా వైద్య, ఆరోగ్యశాఖాధికారి జీవనరాణి, వంగర ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి ఎస్.జ్యోతి, అరసాడ పీ ఎచ్ సీ డాక్టర్ ఈశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

గంజాయి సేవిస్తూ పట్టుబడ్డ నలుగురు వ్యక్తులు అరెస్ట్

విశాలాంధ్ర-డెంకాడ : జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ ఆదేశాలతో డెంకాడ మండలం మోదవలస జంక్షన్ చెక్ పోస్ట్ శివార్లలో బుధవారం కొంతమంది వ్యక్తులు గంజాయి సేవిస్తున్నట్లుగా వచ్చిన సమాచారం మేరకు స్థానిక ఎస్సై ఆరంగి సన్యాసినాయుడు, సిబ్బంది రైడ్ చేసి, గంజాయి సేవిస్తున్న నలుగురు వ్యక్తులను అరెస్టు చేసి, కేసు నమోదు చేసి, వారి వద్ద నుండి నాలుగు మొబైల్ ఫోన్లు, ఒక మోటారు సైకిల్ (స్కూటీ), 240 గ్రాముల గంజాయి సీజ్ చేశామని ఎస్సై తెలిపారు. గంజాయి సేవిస్తూ పట్టుబడిన వారిలో శ్రీకాకుళం జిల్లా సంతబొమ్మాళి మండలం కి చెందిన (1) ఎర్నాగుల గిరి బాబు (22 సం.లు), విశాఖపట్నం పెందుర్తి మండలంకి చెందిన(2) బైలపూడి లక్ష్మి నరసింహ నాయుడు (20 సం.లు), ఆనందపురం మండలం నీలకుండీలుకి చెందిన (3) షేక్ హబీబీ అభి, అనకాపల్లి జిల్లా చీడికాడ మండలానికి చెందిన (4) గంజి వెంకటరావు ఉన్నారని డెంకాడ ఎస్సై సన్యాసి నాయుడు తెలిపారు.

తాగునీటి సమస్యలపై విశాలాంధ్ర వార్తకు స్పందించిన ఎంపీడీఓ

విశాలాంధ్ర-దత్తిరాజేరు : తాగునీటి సమస్యతో అల్లాడుతున్న గ్రామస్తులను ఆదుకోవాలని ఇటీవల వచ్చిన వార్తకి ఎంపీడీఓ వైవీ రాజేంద్ర ప్రసాద్ స్పందించి తక్షణమే ఆర్డబ్ల్యూఎస్ అధికారులను అప్రమత్తం చేశారు. సమస్యను తక్షణమే పరిష్కరించాలని గ్రామానికి త్రాగునీరు ఇవ్వాలని సూచించారు. ఈ సందర్భంగా జిల్లా వ్యవసాయ కార్మిక సంగం అధ్యక్షులు పురం అప్పారావు,ప్రధాన కార్యదర్శి గండేపల్లి భీముడు, గట్టు సత్యనారాయణ కృతజ్ఞతలు తెలియజేసారు.

ఆతవ ఎంపీపీ పాఠశాల సందర్శన : ఎంఈఓ

విశాలాంధ్ర-వేపాడ : మండలంలోని ఆతవ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను మండల విద్యాశాఖ అధికారి పి. బాల భాస్కరరావు బుధవారం సందర్శించారు.ఈ సందర్భంగా పాటశాల పరిసరాలు తరగతి గదులు, పాఠశాల టాయిలెట్స్, కిచెన్ గార్డెన్,డ్రింకింగ్ వాటర్ సిస్టమ్ మొదలగునవి పరిశీలించారు. అంతరం విద్యార్థులతో తెలుగు, ఇంగ్లీష్ చదివించడం రాయించడం, చతుర్విద ప్రక్రియలు చేయించడం, టేబుల్స్ చదివించడం,వర్క్ బుక్స్ మొదలగునవి పరిశీలించిన అంతరం అంగన్వాడీ కేంద్రం ను పరిశీలించి పిల్లలతో అభినయ గేయాలు పాడించారు. 5 సంవత్సరాలు దాటిన విద్యార్థులందరూ ప్రభుత్వ పాఠశాలలో అడ్మిషన్ అయ్యేలా చూడాలని తెలియజేశారు.

స్పీకర్ అయ్యన్నపాత్రుడు నేడు జిల్లాకు రాక

విశాలాంధ్ర-విజయనగరం : రాష్ట్ర శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు నేడు జిల్లాలో పర్యటించనున్నారు. విశాఖపట్నం రామ్‌నగర్‌లోని ఆయన స్వగృహం నుంచి ఉదయం 6 గంటలకు బయలుదేరి, 7.45కి రామభద్రాపురం మండలం బూసాయవలస గ్రామానికి చేరుకుంటారు. గ్రామంలో జరిగే ఒక వివాహ వేడుకలో పాల్గొన్న అనంతరం, అక్కడినుంచి ఉదయం 8.30కి బయలుదేరి తమ స్వస్థలం నర్సీపట్నం చేరుకుంటారు.

13న దేశపాత్రునిపాలెంలో శ్రీసీతారామాంజనేయ ఆలయ ప్రతిష్ఠ

విశాలాంధ్ర-కొత్తవలస : కొత్తవలస మండలం దేశపాత్రునిపాలెం గ్రామంలో నూతనంగా నిర్మించిన శ్రీ సీతారామాంజనేయస్వామి ఆలయ ప్రతిష్ఠ మహోత్సవాలు ఏప్రిల్ 11 నుంచి 13వ తేదీ వరకు గ్రామ పెద్దల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించేందుకు ముమ్మర ఏర్పాట్లు చేపట్టారు. 11న గణపూజతో ఉత్సవాలను ప్రారంభించి 12న ప్రత్యేక పూజలు, హెూమాలు, 13న స్వస్తిశ్రీ చాంద్రమాన శ్రీ విశ్వావసునామ సంవత్సర చైత్ర బహుళ పాడ్యమి ఆదివారం ఉదయం 08గం. 38ని.లకు చిత్రా నక్షత్రయుత వృషభ లగ్నమందు శ్రీ సీతా, రామ, లక్ష్మణ, ఆంజనేయ, విఘ్నేశ్వర స్వామి, జ్ఞాన సరస్వతీ దేవి విగ్రహ ఆలయ శిఖర ప్రతిష్ఠలు తుమ్మికాపల్లి గేటు ఓం సదనం ఆధ్యాత్మిక జ్ఞాన పీఠం వ్యవస్థాపకులు, ఆగమ పండితులు, పలు దేవాలయ ప్రతిష్ఠాపకులు, సహస్రాధిక ప్రతిష్ఠాపనాచార్య, బ్రహ్మశ్రీ అంపోలు ఉమా మహేశ్వర శర్మచే గ్రామ పురోహితులు ఈశ్వరరావు ఆధ్వర్యంలో కార్యక్రమములు భక్తి శ్రద్ధలతో నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు పేర్కొన్నారు. విగ్రహ ప్రతిష్ఠ మహెూత్సవం అనంతరం సీతారాముల కళ్యాణం, మధ్యాహ్నం 12 గంటల నుంచి అన్నదానం, సాయంత్రం సీతారాముల ఉత్సవ విగ్రహాల ఊరేగింపు కార్యక్రమాలు ఉంటాయాన్నారు. అదే రోజు రాత్రి 9 గంటలకు శ్రీ నెల్లూరి నాట్య మండలి ఆధ్వర్యంలో (విశాఖ పట్నం, విజయనగరం కాంబినేషన్) సాంఘిక, పద్య, నృత్య నాటకం దేవ నర్తకి ప్రదర్శించబడునని తెలిపారు. ఆలయ ప్రతిష్ఠ మహెూత్సవంలో భాగంగా గ్రామానికి చెందిన 32మంది భక్తులు బుధవారం సమూహకంగా హనుమాన్ దీక్షలు చేపట్టారు.

కొత్తూరులో శానిటేషన్ అంతంత మాత్రమే...

తడి చెత్త, పొడి చెత్తతో మాకు సంబంధం లేదు చెత్త కనిపిస్తే కాల్చివేయడమే

విశాలాంధ్ర-శృంగవరపుకోట : శృంగవరపుకోట మండలం కొత్తూరు పంచాయతీ పరిధిలో ఉన్నటువంటి అరకు విశాఖపట్నం జాతీయ రహదారి ప్రక్కల చెత్త పేరుకుపోయిందని విశాలాంధ్ర కథనంలో వచ్చినటు వంటి వార్తలకు పంచాయతీ సిబ్బంది స్పందించి హఠాత్తున రంగంలోకి దిగి చెత్తకు నిప్పు పెట్టేసి కనీసం శుభ్రత చేయకుండా అక్కడికక్కడే నిప్పు పెట్టేసి చెత్తను డంపింగ్ చేయకుండా నామమాత్రంగా చేతులు దులుపుకుంటున్నారు. ఈ విషయానికై పంచాయతీ కార్యదర్శి సమాధానం ఇస్తూ చెత్త డంపింగ్ చేయుటకు డంపింగ్ యార్డ్ ఊరుకు దూరంగా ఉందని కనుక చెత్తను డంపింగ్ చేయడానికి ఇబ్బందులు తలెత్తుతున్నాయని తెలియజేశారు. ఎస్‌డబ్ల్యుపిసి కేంద్రాన్ని ఊరికి దగ్గరలో అందుబాటులో ఉండేవిధంగా స్థలాన్ని కేటాయించడానికి ఈవోపీఆర్డి వారికి ప్రతిపాదనలు చేశామని తెలియజేశారు.

రైల్వే ఉద్యోగార్థులకు ఉచిత శిక్షణ

విశాలాంధ్ర-విజయనగరం : రైల్వేలో ఉద్యోగాల భర్తీకి అవసరమైన శిక్షణను రామ్‌కీ ఫౌండేషన్, పరవస్తు క్రియేటివ్ ఫౌండేషన్, లయన్స్ క్లబ్ గ్రీన్‌ల్యాండ్స్ సంస్థలు ఉచితంగా అందించనున్నాయి. ఈ మేరకు ఆయా సంస్థల ప్రతినిధులు ఎం.వి.రామిరెడ్డి, గద్దె భాస్కర్, ప్రొఫెసర్ లక్ష్మీకుమారి ఒక ప్రకటన విడుదల చేశారు. రైల్వే రిక్రూట్‌మెంట్ బోర్డు గ్రూప్ డి పరీక్ష ద్వారా ఖాళీలు భర్తీ చేయనున్న నేపథ్యంలో నిరుద్యోగ యువతకు ఇదో సువర్ణావకాశమని వారు పేర్కొన్నారు. ఈనెల 5వ తేదీన రెండు తెలుగు రాష్ట్రాల్లోని వివిధ నగరాల్లో అర్హత పరీక్ష నిర్వహించనున్నారు. విజయం సాధించిన అభ్యర్థులకు శ్రీధర్ సీసీఎఫ్ సంస్థ నేతృత్వంలో 3-4 నెలలపాటు హైదరాబాదులో ఉచిత శిక్షణ ఇవ్వనున్నారు. అర్హత సాధించిన అభ్యర్థులకు శిక్షణతోపాటు వసతి, భోజనం, స్టడీ మెటీరియల్ ఉచితంగా ఇస్తారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం, విజయవాడ, కర్నూలుల్లో వంద మార్కులకు నిర్వహించే అర్హత పరీక్షను 90 నిమిషాల్లో రాయాల్సి ఉంటుంది. ఆసక్తిగల అభ్యర్థులు పరవస్తు క్రియేటివ్ ఫౌండేషన్ టెలిగ్రామ్ గ్రూపును ఫాలో కావాలని సూచించారు. మరిన్ని వివరాలకు రామ్ కీ ఫౌండేషన్ ప్రతినిధి రేష్మ నెంబర్ 919515658033ను సంప్రదించవచ్చు.

బిఎల్‌ఓ విధులను బాధ్యతాయుతంగా నిర్వహించాలి : ఆర్డీవో సత్యవాణి

విశాలాంధ్ర-చీపురుపల్లి : బూత్ లెవెల్ అధికారులు వారి వారి విధులను బాధ్యతాయుతంగా నిర్వహించాలని చీపురుపల్లి రెవెన్యూ డివిజనల్ అధికారిని జి.వి.సత్యవాణి అన్నారు. బుధవారం నాడు చీపురుపల్లి మండల పరిషత్ కార్యాలయంలోని సమావేశ భవనములు నరకమురుదం చీపురుపల్లి మండలాలకు సంబంధించిన బిఎల్‌ఓ లకు శిక్షణ తరగతులను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఆర్డీవో బిఎల్‌ఓ ఉద్దేశించి ప్రసంగించారు. బిఎల్‌ఓలకు వస్తున్న అన్నిరకాల క్లైములను సకాలంలో పంపించే ఏర్పాటు చేయాలన్నారు. అర్హత గల ప్రతి ఒక్కరికి ఓటు హక్కు కల్పించే విధంగా అవసరమైన చర్యలు తీసుకోవాలన్నారు. ఎన్నికల నిర్వహణకు సంబంధించి బూతులు వారీగా ఏమైనా సమస్యలు ఉంటే వాటిని పరిశీలించి పరిష్కార దిశగా ఉన్నతాధికారులకు నివేదికను అందజేయాలన్నారు. ఎన్నికల విధులను నిర్లక్ష్యం చేయకుండా బాధ్యతగా పనిచేయాలని ఈ సందర్భంగా ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో చీపురుపల్లి తాసిల్దార్ ఎన్. రాజారావు, మెరకముడుదాం తాసిల్దార్, అజు రఫీ ఖాన్, ఉప తాసిల్దార్ ఎం హర్షవర్ధని ఎన్నికల సూపర్వైజర్లు, సిబ్బంది,బిఎల్వోలు పాల్గొన్నారు.

బీసీ రుణమేళాకు 384 మంది హాజరు



విశాలాంధ్ర-రాజాం : స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం ఎంపిడిఓ వి. శ్రీనివాసరావు ఆధ్వర్యంలో బీసీ రుణాల మేళా జరిగింది. మండలంలోని అన్ని గ్రామాలకు చెందిన పలువురు పెద్ద ఎత్తున వచ్చి దరఖాస్తులు అందజేసారు. బ్యాంకుల అధికారుల కూడా మేళాకు హాజరయ్యారు. వివిధ కార్పొరేషన్లకు సంబంధించి ఇచ్చిన టార్గెట్ ప్రకారం లబ్ధిదారుల ఎంపిక జరుగుతుందని ఎంపిడిఓ తెలిపారు. కుల, ఆదాయ ధృవీకరణ ప్రతాల పరిశీలనకు సచివాలయాల వారీగా కౌంటర్లు ఏర్పాటు చేసారు. కార్యాలయం ప్రవేశద్వారం వద్ద చెక్ స్లిప్ ఇచ్చి, దరఖాస్తుదారుని వివరాలు తెలియజేయాలని కోరారు. దీనికోసం ప్రత్యేక కౌంటర్ ఏర్పాటు చేసారు. అక్కడ నుంచి సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన కౌంటర్ల వద్ద స్క్రూట్నీ చేసారు. ఆ తరువాత ఎంపిడిఓ, బ్యాంకుల అధికారులు దరఖాస్తులు స్వీకరించి, లబ్ధిదారులు ఏర్పాటు చేయనున్న యూనిట్ల గూర్చి అడిగి తెలుసుకున్నారు.తాగునీటి సౌకర్యం చలివేంద్రం ఏర్పాటు 5 వేసవి ఎండలు ఎక్కువైన నేపథ్యంలో ఇంటర్వ్యూకు వచ్చేవారికి నీటి ఎద్దడి సమస్య తలెత్తకుండా ఉండేలా ప్రత్యేకంగా తాగునీటి సౌకర్యం ఏర్పాటు చేశారు.

వేసవికాలంలో నీటి ఎద్దడి లేకుండా చేయండి

విశాలాంధ్ర-శృంగవరపుకోట రూరల్ : శృంగవరపుకోట మండల కేంద్రంలో బర్మా కాలనీ గ్రామానికి చేతి బోరులు కొరత ఉండడంతో వాడుక నీరు కోసం ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. సుమారు 1200 మంది నివసిస్తున్న ఈ ప్రాంతంలో రెండు చేతి బోర్లు మాత్రమే ఉన్నాయి అది కూడా అంతంత మాత్రమే పనిచేస్తున్నాయి. వాటర్ ట్యాంక్ నుండి ఇచ్చే నీరు నామమాత్రం గానే అరకొర గానే అందిస్తున్నారు కావున గ్రామ ప్రజలు వాటర్ ట్యాంక్ నుండి వచ్చే నీటిపై ఆధారపడుతున్నారు. కావున గ్రామానికి కనీసం నాలుగు చేతి బోర్లు వేయించి నీటి ఎద్దడి నుండి తప్పించవలసిందిగా ప్రాంతవాసులు కోరుకుంటున్నారు.

ప్రస్తుత చైర్మన్ మురళీకృష్ణారావుపై అవిశ్వాస తీర్మానం పెట్టాలి

కలెక్టర్‌కు వినతి

విశాలాంధ్ర-బొబ్బిలి : కలక్టర్ అంబేద్కర్ కి మున్సిపల్ చైర్మన్ వెంకట మురళీకృష్ణ రావు పై అవిశ్వాస తీర్మానం పెట్టాలని వినతి పత్రాన్ని పట్టణ టిడిపి అధ్యక్షుడు రాంబర్కి శరత్ , కౌన్సిల్ సభ్యులు గెంబలి శ్రీనివాసరావు లు బుధవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో అందజేశారు.ఇటీవల కౌన్సిల్ సభ్యులు రాజా ప్యాలెస్‌లో టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు మాజీ మంత్రి సుజయ్ కృష్ణ రంగారావు వద్ద ప్రస్తుత చైర్మన్‌పై అవిశ్వాస తీర్మానం పెట్టాలని వైయస్సార్ కాంగ్రెసు పార్టీ కౌన్సిల్ సభ్యులు మద్దతు ఇస్తామని ప్రకటించారు.

ప్రశాంత్‌నగర్ తాగునీటి సమస్య పరిష్కరించండి

విశాలాంధ్ర-విజయనగరం : పట్టణంలోని దాసన్నపేట పరిదిలోని 6వ డివిజన్‌లో ఉన్న ప్రశాంత్ నగర్ చివరి ఇళ్ళకు తాగునీరు అందకపోవడంతో స్థానికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ప్రతీ రోజూ తాగునీటి నిమిత్తం పక్క వీదిలో ఉన్న స్థానికులు బతిమిలాడుకుని నీరు తెచ్చుకోవాల్సిన పరిస్థితి. తమ ప్రాంతంలో కుళాయి పైపులు వేసారని, కానీ నీటి సరఫరా కనెక్షన్ ఇవ్వలేదని కాలనీ వాసులు ఆవేదన చెందుతున్నారు. ఈమేరకు ఈప్రాంత వాసులంతా కలిసి మున్సిపల్ కార్పోరేషన్ కార్యాలయానికి వెళ్ళి తమ వినతి పత్రం అందజేసారు. కమీషనర్ వెంటనే ఈసమస్యను పరిష్కరించేందుకు దృష్టి సారించాలని కోరుతున్నారు.

ఎఎస్‌ఐ సతీష్‌కి అభినందనలు

విశాలాంధ్ర-నెల్లిమర్ల : నెల్లిమర్ల ఎఎస్ఐ సతీష్‌కి జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ అభినందనలు తెలిపారు. బుదవారం ఎస్పీ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో నెల్లిమర్ల పోలీస్ స్టేషన్లో సుదీర్ఘకాలంగా పనిచేస్తున్న ఏఎస్ఐ సతీష్ ని ఎస్పీ వకుల్ జిందాల్ అభినందించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ అంకితభావం, పట్టుదల, నిబద్ధత, విధేయత పోలీస్శాఖకు గొప్ప మార్గదర్శకమని, సమర్థవంతంగా నిర్వహించిన విధులు అందరికీ ఆదర్శప్రాయంగా ఉంటాయని తెలిపారు. అనంతరం ఎఎస్ఐ సతీష్‌ని ఎస్పీ అభినందిస్తూ ప్రశంసా పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

భవిత కేంద్రంలో 'ఆటిజం' దినోత్సవంపై అవగాహన

విశాలాంధ్ర-డెంకాడ : మండల కేంద్రంలో బుధవారం భవిత ప్రత్యేక అవసరాలు గల పిల్లల వనరుల కేంద్రంలో అంతర్జాతీయ ఆటిజం దినోత్సవం సందర్భంగా ఆటిజం పై అవగాహన కార్యక్రమం పిల్లలు తల్లిదండ్రుల సమక్షంలో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ కార్యక్రమానికి మండల విద్యాశాఖ అధికారి శ్రీరామ్ పినతాడివాడ ఎంపీ యు పి పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాజశేఖర్ హాజరయ్యారు ఈ సందర్భంగా వారు ఆటిజం ఒకప్పుడు తక్కువగా ఉండేదని రోజు రోజుకి ప్రపంచ వ్యాప్తంగా పెరుగుతుందని ప్రతి 42 మంది పిల్లలలో ఒక ఆటిజం పిల్లలు ఉన్నారని ఈ వైకల్యం లక్ష్యం నివారణ పద్ధతులను తల్లిదండ్రులకు వివరించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో బి రవీంద్రరావు కే అప్పలరాజు తదితరులు పాల్గొన్నారు.

ధర్మవరం కాలేజీలో ఇంటర్ ద్వితీయ సంవత్సరం తరగతులు ప్రారంభం

విశాలాంధ్ర-శృంగవరపుకోట : ధర్మవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో గల హైస్కూల్ ప్లస్ ఫర్ గర్ల్స్ (బాలికల జూనియర్ కళాశాల)లో ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం విద్యార్థినిలకు తరగతులు ప్రారంభం అయినట్లు శృంగవరపుకోట మండల విద్యాశాఖాధికారి బి నరసింగరావు, హెచ్ఎం బి ఉమామహేశ్వరరావు తెలిపారు. మంగళవారం ఎస్.కోట మండల విద్యాశాఖ అధికారి బి నర్సింగరావుగారు ధర్మవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించారు. ఈ సందర్భంగా ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం విద్యార్థినిలను ఉద్దేశించి మాట్లాడారు. ఏప్రిల్ ఒకటో తేదీ నుండి ధర్మవరం హైస్కూల్ ప్లస్‌లో ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం విద్యార్థినిలకు తరగతులు ప్రారంభమైనట్లు తెలిపారు. ధర్మవరం హైస్కూల్ ప్లస్ (బాలికల జూనియర్ కళాశాలలో)లో ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరం మరియు ద్వితీయ సంవత్సరం విద్యార్థినిలు మంచి ఫలితాలు సాధిస్తారని ఆశిస్తున్నట్లు తెలియజేసారు. ధర్మవరం హైస్కూల్ ప్లస్ లో ఇంటర్మీడియట్ చదివే విద్యార్థినులకు ప్రభుత్వం ఉచితంగా పాఠ్య పుస్తకాలు, నోటు పుస్తకాలు, బ్యాగు, ద్వితీయ సంవత్సరం విద్యార్థులకు ప్రాక్టికల్ పుస్తకాలు, మాన్యువల్ పుస్తకాలు, మధ్యాహ్న భోజన పథకం ఇలా అన్ని సౌకర్యాలు ప్రభుత్వమే ఉచితంగానే అందజేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి బి.నరసింగరావు, పాఠశాల ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు ఆర్ వి ఎస్ ఎన్ మూర్తి, ధర్మవరం పి జి టి ఆధ్యాపకులు రహీం షేక్ లాల్, ఎస్ వి ఎస్ ఎన్ మూర్తి (సతీష్ మాస్టర్), సిహెచ్ కృష్ణంరాజు, ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం విద్యార్థినులు తదితరులు పాల్గొన్నారు.

వేసవి నీటి ఎద్దడి లేకుండా సిబ్బంది చర్యలు తీసుకోవాలి

మున్సిపల్ కమిషనర్ లాలం రామలక్ష్మి

విశాలాంధ్ర-బొబ్బిలి : పురపాలక కార్యాలయంలో వాల్వ్ ఆపరేటర్లు, పైప్ లైన్ ఫిట్టర్, అన్ని వార్డు సచివాలయాల ఎమినిటీ సెక్రటరీలు, మున్సిపల్ అసిస్టెంట్ ఇంజనీర్లు మరియు డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వారితో రానున్న వేసవికాలం దృష్ట్యా తీసుకోవలసిన ముందస్తు వేసవి నివారణ చర్యలు పై మున్సిపల్ కమిషనర్ లాలం రామలక్ష్మి సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో పట్టణ పరిధిలో తాగునీటి సరఫరా చేయు వేళలలో సంబంధిత వార్డు ఎమినిటీ సెక్రటరీ, మున్సిపల్ అసిస్టెంట్ ఇంజనీర్(త్రాగునీటి సరఫరా) మరియు డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఫీల్డ్ పరిశీలన చేసి త్రాగునీటి నమూనాలు సేకరించి ప్రమాణాలకు లోబడి నీటి సరఫరా జరుగుతున్నది లేనిది పరీక్షించాలని భోజరాజపురం ప్రధాన నీటి సరఫరా కేంద్రం వద్ద ఇన్ఫిల్ట్రేషన్ బావులకు చేయించవలసిన మరమ్మతులు మరియు ఇతర ఎలక్ట్రిఫి కెషన్ పనులు యుద్ధప్రాతిపదికన చేయాలని, పట్టణ పరిధిలో తాగునీటి సరఫరా జరుగుతున్నప్పుడు ఏవైనా లీకులను గుర్తించినట్లయితే వాటిని వెంటనే అరికట్టి నీరు వృధాగా పోకుండా చూడాలని, మంచినీటి కుళాయిల వద్ద అవసరమైన మరమ్మతులు చేయించి, కుళాయి హెడ్లను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. పట్టణ పరిధిలో ఉన్న బోర్‌వెల్స్ పరిశీలించి మరమ్మతులు చేయించి త్వరితగతిన పూర్తిస్థాయిలో వినియోగంలోకి తీసుకురావాలని ఆదేశించారు.పట్టణ పరిధిలో ఉన్న పైలెట్ వాటర్ సప్లై స్కీములను పరిశీలించి వాటికి అవసరమైన మరమ్మతులు చేయించి పూర్తిస్థాయిలో వినియోగంలోకి తీసుకురావాలని తెలియజేశారు. పట్టణ పరిధిలో నీటిని వృధా చేయరాదని, త్రాగునీరు పట్టుకున్న తర్వాత కుళాయి హెడ్లను బిగించి నీటిని పొదుపు చేయాలని మైక్ అనౌన్స్మెంట్ల ద్వారా ప్రజలకు తెలియజేయాలని.పట్టణ పరిధిలో జరుగుతున్న అభివృద్ధి పనులను పర్యవేక్షించి త్వరితగతిన పూర్తి చేసి, ఇంకనూ టెండర్లు పిలవాల్సిన వాటికి వెంటనే టెండర్లు పిలిచేందుకు కార్యాచరణ సిద్ధం చేయాలని ఆదేశించారు.పట్టణ పరిధిలో జనసంచారం ఎక్కువగా ఉన్న ప్రాంతాలను గుర్తించి ఆయా ప్రాంతాలలో చలివేంద్రాలు ఏర్పాటు చేసి ప్రజలు వేసవి తాపానికి గురికాకుండా చూడాలని ఆదేశించారు.

వికలాంగులను అగౌరవపరచవద్దు

విశాలాంధ్ర-మెంటాడ : వికలాంగులను ఎవరూ కూడా అగౌరవపరచ కూడదని ఉన్నత పాఠశాల ప్రధానో ఉపాధ్యాయుని అరుణ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని స్థానిక మండల ప్రాథమిక పాఠశాలలో మండల విద్యాధికారి బి2 శివాజీ వర్మ ఆధ్వర్యంలో ప్రపంచ మూగవ్యాధి దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దివ్యాంగులు ఎక్కడ ఉన్నా గౌరవించాలని, వారిలోని ఒంటరి తనాన్ని పోగొట్టి సమాజంలో ఉన్నతంగా చూడాలన్నారు. వారిని అడ్డపేర్లతో పిలవరాదని, వారి అభివృద్ధికి ప్రతి ఒక్కరూ తోడ్పాటును అందించాలని కోరారు. పిల్లలలో మూగవ్యాధిని గుర్తించి సమస్య పరిష్కారం కోసం వైద్యులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, సమాజంలోని ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. భవిత సెంటర్ కు వచ్చే విద్యార్థులకు రవాణా, స్టైఫండ్, ఎస్కార్ట్, హెూం బేస్డ్ మొదలగు సదుపాయాలు కల్పించడం జరిగిందన్నారు. వీటిని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా ప్రధానో ఉపాధ్యాయిని అరుణ మాట్లాడుతూ తల్లిదండ్రులు తమ పనులు ఒత్తిడి వంటి కారణాలను చూపించి దివ్యాంగ పిల్లల పట్ల అశ్రద్ధ చూపరాదని అనంతరం ప్రత్యేక ఉపాధ్యాయులు చంద్రరావు పద్మజ మాట్లాడుతూ ఈ పిల్లలు సాధారణ పిల్లల వలె కనిపించి నాప్పటికీ వారిలో ప్రత్యేక లక్షణాలు ఉంటాయని పిల్లలకు మూడేళ్ల వయసులోనే ఈ సమస్యను గుర్తించవచ్చని తద్వారా వారిలో ప్రత్యేక శిక్షణ ద్వారా సాధారణ పిల్లల స్థాయికి తీసుకురావడానికి అవకాశం ఉంటుందన్నారు.ఈ కార్యక్రమంలోప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు గోవిందరావు ఆయాలు, పిల్లలు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

గ్రామాల్లో తాగునీటి సమస్యపై కుళాయిలు, బోర్లు పరిశీలన

విశాలాంధ్ర-డెంకాడ: మండలం లోని పలు గ్రామ పంచాయతీలలో త్రాగునీటి సమస్య కుళాయిలు బోర్లను బుధవారం శ్రీనివాస్ పరిశీలించారు. మండలంలో ఎక్కడైనా తాగునీటి సమస్య ఉంటే సెల్ నంబర్ 7382563040కి కాల్ చెయ్యాలని ఈవోపీఆర్డీ శ్రీనివాసరావు సూచించారు. జిల్లా కలెక్టర్, మండల ప్రత్యేక అధికారి ఆదేశాల మేరకు పిన తాడివాడ గ్రామ పంచాయతీలో బుధవారం ఆయన పర్యటించారు. గ్రామంలోని తాగునీటి బోర్లు, కుళాయిలను పరిశీలించారు. స్థానిక మంచినీటి ట్యాంక్ ను పరిశీలించి, క్లోరినేషన్ గురించి సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. డెంకాడ చంపావతి నదిలో ఉన్న తాగునీటి పథకానికి నీరు సక్రమంగా అందలేదని గ్రహించి, బావిలోకి నీటిని మళ్లించేందుకు ఏర్పాట్లు చేశారు. గ్రామ ప్రజలకు సురక్షితమైన తాగునీరు అందించడానికి చర్యలు తీసుకుంటున్నట్లు ఈ సందర్భంగా ఈవోపీఆర్డీ తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి టి. వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.

'ఆటిజం' గల పిల్లల్లో మానసిక ఎదుగుదలకు ఉపాధ్యాయుల కృషి చేయాలి

విశాలాంధ్ర-వంగర : నాడీ సంబంధిత రుగ్మతల వల్ల కొంతమంది పిల్లలకు ఆటిజం వస్తుందని వీరిలో మానసిక ఎదుగుదలకు సహిత విద్య వనరుల ఉపాధ్యాయులు మరింతగా కృషి చేయాలని వంగర ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు వై.రామకృష్ణ కోరారు. బుధవారం ప్రపంచ ఆటిజం దినోత్సవం సందర్భంగా వంగర మండలంలోని భవిత కేంద్రంలో ఏర్పాటుచేసిన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వై రామకృష్ణ మాట్లాడుతూ చిన్ననాటి నుంచే చాలామంది పిల్లల్లో నాడీ వ్యవస్థ లోపం వల్ల ఆటిజం వస్తుందని వీరిలో శారీరక, మానసిక ఎదుగుదల కోసం ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు కృషి చేయాలని సూచించారు. ఇలాంటి పిల్లలు ఎవరితో కలవకుండా ఒంటరిగా ఉండడానికి ఇష్టపడతారని అలాంటి వారి పట్ల తల్లి తండ్రులు ప్రత్యేక దృష్టి సారించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సహిత విద్యా వనరుల ఉపాధ్యాయులు వై.సంగోజీ తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఋణ, జీవనోపాధుల ప్రణాళికపై విఓఏలు, ఎన్యుమరేటర్లకు శిక్షణ

విశాలాంధ్ర-కొత్తవలస : 2025-26 ఆర్థిక సంవత్సరానికి ఋణ ప్రణాళిక, జీవనోపాదుల ప్రణాళిక తయారు చేయుటకుగానూ కొత్తవలస మండల సమాఖ్య వెలుగు కార్యాలయంలో కొత్తవలస ఏపిఎం ఉమామహేశ్వర రావు, మండల స్పెషల్ ఏపీఎం విజయలక్ష్మి ఆధ్వర్యంలో మండలంలోని విఓఏలు, ఎన్యుమరేటర్లకు బుధవారం మండలస్థాయి శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. గ్రామసంఘాల నుండి 8 సంఘాలకు ఒక ఎన్యూమరేటర్ ను చదువుకున్న వారిని ఎంపిక చేసి వారికి శిక్షణ ఇచ్చి వారి ద్వారా గ్రామంలో సంఘ సభ్యురాలి వారిగా ఈశిక్షణ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ఈఓపిఆర్డి శ్రీదేవి పాల్గొని ప్రభుత్వ లక్ష్య సాధన దిశగా పనిచేయాలని దిశానిర్దేశం చేశారు. కార్యక్రమంలో మండల సమాఖ్య అధ్యక్షురాలు శ్రీదేవి, సీసీలు పాల్గొన్నారు.

బాడంగిలో ప్రపంచ ఆటిజం దినోత్సవం

విశాలాంధ్ర-బాడంగి : స్థానిక బాడంగి జిల్లా పరిషత్ పాఠశాల ఇంచార్జ్ హెచ్ఎం కె ఈశ్వరరావు ఆధ్వర్యంలో ప్రపంచ ఆటిజం దినోత్సవం ఘనంగా బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రత్యేక ఉపాధ్యాయుడు ఈశ్వరరావు మాట్లాడుతూ ప్రతీ ఏడాది ఏప్రిల్ 2న ఆటిజంపై ప్రజలలో అవగాహన కోసం ప్రపంచ వ్యాప్తంగా ఆటిజం దినోత్సవం జరుపుతున్నారని అన్నారు. ఆటిజం అనేది వ్యాధికాదు అది ఒక మానసికస్థితి వీరిలో కమ్యూనికషన్ సమస్యలు,ఒంటరితనం ఎక్కువగా ఉంటుందని ఈ ఆటిజం స్థితి రావటానికి సరైన కారణాలను కనుగొనలేదన్నారు. ఆటిజానికి కచ్చితమైన చికిత్స అంటూ ఏమీ లేదు. అయితే ప్రతి ఒక్కరికి వారి లక్షణాలను బట్టి ఆక్యుపేషనల్ థెరపీ, స్పీచ్ థెరపీ వలన కొంతవరకు పిల్లలకు మానసిక సమస్యలనుండి దూరం చేయొచ్చని పాఠశాలలో చదువుతున్న దివ్యాంగ విద్యార్థులకు సాధారణ విద్యార్థులు అన్ని కార్యక్రమాలలో సాయపడాలని, పాఠశాలలో కూడా దివ్యాంగులకు అన్ని రకాల సౌకర్యాలు కల్పిస్తున్నామని తెలిపారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు డి.రమేష్, సత్యన్నారాయణ, గోవింద శంకరరావు, విద్యార్థులు పాల్గొన్నారు.

స్వయం సహాయ సంఘాలకు వార్షిక ఋణ జీవనోపాదులపై శిక్షణ : డి.ఆర్.డి.ఏ ఏపీడి కే సావిత్రి

విశాలాంధ్ర-వేపాడ :2025-26 ఆర్థిక సంవత్సరంనకు గాను స్వయం సహాయక సంఘాలకు వార్షిక ఋణ, జీవనోపాదుల ప్రణాళికల తయారీలపై విఓఏలకు, ఎన్యుమలేటర్లకు మండల స్థాయి శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. మండల కేంద్రమైన వేపాడ మండల మహిళా సమాఖ్య భవనంలో బుధవారం నిర్వహించే ఈ శిక్షణకు ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఆమె మాట్లాడుతూ మహిళా సంఘాలు అర్థికంగా బలోపేతం అయ్యేందుకు ఈ శిక్షణా తరగతులు ఉపయోగపడతాయన్నారు. పొదుపు సంఘాలు సంఘం యొక్క నియమ నిబంధనలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని గ్రామస్థాయి వీఓఏలు ఎనిమిలెటర్లు గ్రామస్థాయిలో ఇచ్చే శిక్షణలకు బ్యానర్స్ సౌండ్ సిస్టం సిద్ధం చేసుకోవాలని, అలాగే గ్రామస్తులకు అందరికీ అర్థమయ్యే విధంగా సౌండ్ సిస్టం ఉండాలని,అలాగే ప్రతి బ్యాచ్ కు 40 నుండి 50 వరకు విఓఏలు ఏన్యూమిలేటర్లతో కలిపి ట్రైన్లు ఉండే విధంగా ప్రతిపాదన తయారు చేసుకోవాలని, ఎస్ హెచ్జిలో డేటా తప్పులు లేకుండా చూసుకోవాలని, ఒక సీసీ పరిధిలో గ్రామాలు శిక్షణ పూర్తయిన తర్వాత మరో సిసి పరిధిలో గ్రామాలకు శిక్షణకు సిద్ధం చేసుకోవాలని, ఎక్కువ డ్వాక్రా సంఘాల గ్రూపులు ఉన్న గ్రామాలను ముందుగా ప్రారంభించాలన్నారు. గ్రామాల్లో ప్లాన్ తయారు చేసే ముందు విఓఏ గ్రామాల్లో సమావేశం ఏర్పాటు చేయాలన్నారు. గ్రామాల్లో జరిగే ఈ శిక్షణా తరగతులకు జిల్లా సేర్ప్ ఆదేశాల మేరకు జిల్లా అధికారులు హాజరవుతారన్నారు. ఈ శిక్షణా తరగతులకు సంబంధించి డిఆర్డిఏ కార్యాలయంకు ఎప్పటికప్పుడు సమాచారం తెలియజేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏపిఎం సూర్యనారాయణ సీసీలు, ఆయా గ్రామాల విఓఏలు తదితరులు పాల్గొన్నారు.

స్థల వివాదంలో వ్యక్తిపై అర్చకుడు దాడి

ఆసుపత్రిలో చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

విశాలాంధ్ర-రాజాం : రాజాం పోలిపల్లి పైడితల్లి అమ్మవారి ప్రధానార్చకుడు వేమకోటి సూర్యనారాయణ శర్మకి, పక్కి వెంకన్న దొర అనే రిటైర్డ్ అగ్రికల్చర్‌లో పనిచేసిన ఇరువురికి స్థల విషయంలో గత కొన్నాళ్లుగా సమస్య ఉన్నట్లు, అదే విషయంపై ప్రధాన అర్చకుడు వెంకన్న దొరపై దాడి చేశారని ఈ దాడి చేయడంవలన పక్కి వెంకన్న దొర చనిపోయినట్లు భార్య మమతా బెనర్జీ, కుటుంబం ఆరోపిస్తూ పోలీసులకు ఫిర్యాదు చేశారు. మెంతిపేట, ఎస్సీ కాలనీలో వెంకన్న దొర ఇంటి వెనుక భాగంలో ఉన్న మెట్లను సూర్యనారాయణ శర్మ విరగొట్టి తన ఇల్లుని కట్టుకోవడంతో వెంకన్న దొర దంపతులిద్దరూ వెళ్లి ఆయనను అడగగా నాకు ఇంటికి వాస్తు కి సరిపోవడం లేదని అందుకే విరగ కొట్టానని సమాధానం చెప్పడంతో, మా స్థలంలో మీరు ఇల్లు నిర్మించడం సరికాదని వెంకన్న దొర అడగగా, నేను ఇలాగే కడతాను మీరు ఏమి చేసుకుంటారు చేసుకో, ఎవరితో చెప్పుకుంటారు చెప్పుకో అని సమాధానం ఇచ్చి, భార్యాభర్తలను ఇద్దరిని సూర్యనారాయణ శర్మ, వెంకన్న దొర దంపతులును కొట్టినట్లు వెంకన్న దొర తలకు తీవ్ర గాయం అయిందని కుటుంబం ఆరోపిస్తున్నారు. వెంకన్న దొరను హుటా హుటిన వైజాగ్ కార్పొరేట్ హాస్పిటల్ లో జాయిన్ చేయగా చికిత్స పొందుతూ చనిపోయారని, మా ఆయన చనిపోవడానికి కారణం సూర్యనారాయణ శర్మ కారణం అని వెంకన్న దొర భార్య మమతా బెనర్జీ, కొడుకు నాగేంద్రబాబు ఆరోపిస్తున్నారు.ఈ విషయం స్థానిక పోలీస్ స్టేషన్లో కంప్లైంట్ చేయగా ఎస్సీ ఎస్టీ, ఎట్రా సిటీ కేసు నమోదు చేసి డిఎస్పి విచారణ చేపట్టారు.

అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్సీ

విశాలాంధ్ర-శృంగవరపుకోట : పట్టణ కేంద్రంలో శ్రీనివాస కాలనీలో రెండు లక్షల ఎన్.ఆర్.ఇ.జి.ఎస్ నిధులతో చేపట్టనున్న కాలువ మరియు కలవర్ట్ పనులకు ఎమ్మెల్సీ ఇందుకూరి రఘు రాజు బుధవారం భూమి పూజ చేశారు. అనంతరం కాలనీలో గల ఎంపీపీ స్కూల్లో పరిశీలించి పిల్లలతో మాట్లాడారు ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ రాష్ట్ర టూరిజం శాఖ డైరెక్టర్ ఇందుకూరి సుధారాణి, మేజర్ పంచాయతి సర్పంచ్ గానివాడ సంతోషి కుమారి గారు ఈ కార్యక్రమం లో ఎంపీటీసీ మజ్జి దేవి, దార గిరి , వార్డ్ మెంబెర్ ఆదారి సూరిబాబు ,గంగరాజు, వాకాడ రమణ, మోపడ శ్రీను, వబ్బిన సతీష్, మద్ది కృష్ణ ,బ్రాహ్మజీ తదితరులు పాల్గొన్నారు.